క్లుప్తంగా

ఈక్రాప్‌తో రైతులకు ప్రయోజనం



ఈక్రాప్ వివరాలు వెల్లడిస్తున్న ఏడీఏ రజని

ఆమదాలవలస రూరల్: ఈక్రాప్ నమోదుతో రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయశాఖ ఏడీఏ బగ్గు రజిని అన్నారు. తోటాడ రైతు భరోసా కేంద్రంలో ఈక్రాప్ నమోదుపై శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈక్రాప్ నమోదు చేయించుకున్న రైతులు తమ వివరాలను ఆర్‌బీకేల వద్ద ఉంచిన జాబితాలో సరిచూసుకోవాలని సూచించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే గ్రీవెన్స్‌లో పెట్టి సరిచేస్తామన్నారు. తప్పులను సరిచేసేందుకు ఆదివారంతో గడువు ముగుస్తోందన్నారు. కార్యక్రమంలో ఏవో మెట్ట మోహనరావు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలకు వంటపాత్రలు సరఫరా



వాహనంలో వంటపాత్రలను తరలిస్తున్న దృశ్యం

సారవకోట: ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకం నిర్వాహణ కోసం కొత్తగా వంట పాత్రలను అధికారులు కేటాయించారు. వీటిని శనివారం స్థానిక ఎంఆర్సీ నుంచి వాహనాల్లో ఎంఈవో ఎంపీ రమణ పర్యవేక్షణలో పాఠశాలలకు సరఫరా చేశారు.

నేడు సరుబుజ్జిలిలో స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి: సరుబుజ్జిలిలో ఆదివారం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయం నుంచి శనివారం ప్రకటన జారీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం పది గంటలకు సరుబుజ్జిలిలోని గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం నూతన భవనాలను స్పీకర్ ప్రారంభిస్తారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం

ఆమదాలవలస రూరల్: పూజారిపేట ప్రాంతానికి చెందిన సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కుటుంబానికి ఆసరాగా ఉండే వ్యక్తి మరణించడం, అతని తల్లి వృద్ధురాలు కావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కృత్విక్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఎస్ఎస్‌టీ స్వచ్ఛంద సంస్థ, కృత్విక్ ఫౌండేషన్ సహకారంతో రూ. 5 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని సత్యనారాయణ కుటుంబానికి శనివారం అందజేసినట్లు ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్ను తెలిపారు. కార్యక్రమంలో హరనాథ్, అశోక్, రాజేష్ కుమార్, శేఖర్, రామారావు పాల్గొన్నారు.


గాయపడిన యువకుడు మృతి

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీ బ్రాహ్మణవీధికి చెందిన యువకుడు కొండాల ధర్మరాజు (18) రాగోలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై మహమ్మద్ యాసీన్ తెలిపారు. ఈ నెల 25వ తేదీన ధర్మరాజు తనఇంటి మేడపై నిద్రిస్తూ ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. తొలుత పాతపట్నం సీహెచ్‌సీకి కుటుంబసభ్యులు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా.. అక్కడ చికిత్స పొందుతూ ధర్మరాజు చనిపోయినట్టు ఎస్సై చెప్పారు. మృతుని తండ్రి ఆదినారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ర్యాప్తు చేస్తున్నామన్నారు.

విద్యార్థులకు అభినందనలు

హిరమండలం: ఎచ్చెర్లలోని బీఆర్‌ఏయూలో ఇటీవల వివిధ విభాగాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ప్రతిభకనబర్చారు. వారిని ప్రధానోపాధ్యాయుడు టి.కేశవరావు, ఉపాధ్యాయ సిబ్బంది శనివారం అభినందించారు. వక్తృత్వ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో జె.మానస, వ్యాసరచన పోటీల్లో కె.జ్ఞానేశ్వరి, క్విజ్‌లో జి.ఉదయ్‌కిరణ్, ఇప్పిలి నవ్య, బత్తుల హాణికంతలు ప్రతిభ చూపారని హెచ్‌ఎం తెలియజేశారు.

నీలమణిదుర్గ ఆలయం మూసివేత



పాతపట్నం: మూసివేసిన నీలమణిదుర్గ ఆలయం

పాతపట్నం: చంద్రగ్రహణం సందర్భంగా పాతపట్నంలోని గ్రామ దేవత నీలమణిదుర్గ ఆలయాన్ని శనివారం రాత్రి ఏడు గంటలకు అర్చకులు మూసివేశారు. ఆదివారం ఉదయం ఏడు గంటల తరువాత ఆలయాన్ని శుద్ధి చేసి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తామని ఆలయ ఈవో టి.వాసుదేవరావు తెలిపారు. అలాగే స్థానిక మహేంద్ర తనయా నది తీరాన ఉన్న నీలకంఠేశ్వర, స్థానిక మార్కెట్ యార్డు వద్ద ఉన్న వెంకటేశ్వర ఆలయాలను కూడా మూసి వేశారు.

గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కృషి

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- తొగరాం అర్‌అండ్‌బి రోడ్డుకు శంకుస్థాపన



రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: గ్రామీణ రహదారుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. తొగరాం నుంచి రాగోలు జంక్షన్ వరకు గల ఆర్అండ్‌బీ రహదారి బీటీ రోడ్డు కోసం రూ. 3.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో పథకాలు, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. రెండు నియోజకవర్గాలను కలుపుతూ, జిల్లా కేంద్రానికి అతి తక్కువ సమయంలో చేరుకునేందుకు ఈ రహదారి నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నో గ్రామాలకు ఉపయోగపడే ఈ రోడ్డును త్వరితగతిన నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు పక్కా రహదారులు నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో, ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, అర్హతే ప్రామాణికంగా తీసుకుని పథకాలను ప్రజలకు అందిస్తున్న గొప్ప నాయకుడిగా ప్రజల గుండెల్లో జగనన్న నిలుస్తున్నారన్నారు. మాట తప్పని, మడం తిప్పని నేత దేశంలో ఎవరైనా ఉన్నారంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరు వివిధ రాష్ట్రాల్లో వినిపిస్తుందని గుర్తు చేశారు. పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ల సిద్ధాంతంగా పాటిస్తూ పాలన అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గడపకు జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీరు అందించేందుకు కుళాయిలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, ఈవోపీఆర్డీ డి.గోవిందరావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ జె.సుధాకర్, ఈఈ రవినాయక్, డీఈ జగన్నాథరావు,, పంచాయతీ కార్యదర్శి ఎస్.హరీష్, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, కొత్తవలస సర్పంచ్ మెట్ట నాగజ్యోతి, ఎంపీటీసీ సభ్యుడు కూటికుప్పల సన్యాసిరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మెట్ట ఆనందరావు, గురుగుబెల్లి అప్పలనాయుడు, తమ్మినేని వేణు, తిర్లంగి రామారావు, గురుగుబెల్లి నీలారావు, తాండ్ర ధనుంజయరావు, గురుగుబెల్లి గిరి, చిలకలపల్లి సురేష్, ఎన్ని రామచంద్రరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో స్పీకర్ తమ్మినేని సీతారాం



ఉవ్వపేటలో నిరుపేదలకు ఇంటి పట్టాలు అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. వావాం, ఉవ్వపేట గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేయడంతోపాటు నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా అని ఆరా తీశారు. ప్రజలు విన్నవించిన సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకున్నారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీలు సూచించిన వారికే పథకాలు వర్తించేవన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేస్తున్నారన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నకల్లో అండగా నిలవాలని గ్రామస్తులను కోరారు. అనంతరం ఐదుగురు నిరుపేదలకు ఇంటి స్థలం పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, ఎంపీడీవో ఎం.రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, స్థానిక సర్పంచ్ గొల్వె మంజుల మండల కన్వీనర్ల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, నాయకులు బట్న వెంకటనాయుడు, గొల్వె గోపాలరావు, చింత విశ్వనాథం, వడ్డాది రమణ, సూరపు అప్పన్న, బొడ్డేపల్లి నాగరాజు, హెచ్.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

'సీఎం ఫొటో లేదని ప్రశ్నిస్తే తప్పేంటి'



మాట్లాడుతున్న మల్లేశ్వరరావు

సరుబుజ్జిలి: అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఫొటోలేదని అధికారులను స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రశ్నించడంలో తప్పేమి ఉందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు అన్నారు. ఈ విషయం టీడీపీ నేతలకు నేరంలా అనిపించడం తగదన్నారు. ఇటీవల సరుబుజ్జిలి నుంచి కొమనాపల్లి ఆర్అండ్‌బీ రహదారి పనులకు శంకుస్థాపన సమయంలో శిలాఫలకంపై సీఎం ఫొటో లేకపోవడంతో స్పీకర్ అధికారులను ప్రశ్నించి, కార్యక్రమాన్ని వాయిదా వేశారు. దీనిపై టీడీపీ నేతలు దిగజారుడు విమర్శలు చేయడాన్ని మల్లేశ్వరరావు శనివారం ఖండించారు. అభివృద్ధి గురించి టీడీపీ నేతలు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మునుపెన్నడూ లేనంతగా నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతోందన్నారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలన్నారు.

నేడు ప్రభుత్వ భవనాలు ప్రారంభం

ఎల్.ఎన్.పేట: చొర్లంగి, రావిచెంద్రి గ్రామ సచివాలయ నూతన భవనాలను పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం ప్రారంభిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి శనివారం తెలిపారు. ఒక్కో భవనాన్ని రూ.40 లక్షలతో నిర్మించినట్లు చెప్పారు.

షిర్డీసాయినాథునికి విజయవాడ ఏఎస్పీ పూజలు



పూజలు చేస్తున్న ఏఎస్పీ రమణ

పాతపట్నం: పాతపట్నంలోని షిర్డీగిరిపైన కొలువైన షిర్డీసాయినాథుని విజయవాడ అడిషనల్ ఎస్పీ ఆర్.రమణ శనివారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వాదాలను అందజేశారు. మందిరం సభ్యులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమావేశం

ఎల్.ఎన్.పేట: రావిచెంద్రి గ్రామ సచివాలయం వద్ద ఆదివారం ఉదయం 11 గంటలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. ఈ విషయాన్ని ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి శనివారం తెలిపారు. పార్టీ శ్రేణులందరూ హాజరు కావాలని కోరారు.

సందడిగా కొమ్ములు పండగ



ఉర్లాంలో కొమ్ములు పండుగలో పాల్గొన్న రైతులు

నరసన్నపేట: మండలంలో గౌరీపౌర్ణమి సందర్భంగా రైతులు సందడిగా కొమ్ములు పండగ నిర్వహించారు. కొమ్ములను అమ్మవారి వద్ద ఉంచి మొక్కులు తీర్చుకున్న తర్వాత కొమ్ములను పొలాల్లో నాటారు. నరసన్నపేట నాయుడు వీధి, భవానీపురం, ఉర్లాం, కోమర్తి గ్రామాల్లో ఈ కొమ్ములు పండగ శనివారం నిర్వహించారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



రచ్చబండ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న శ్రీనివాసరావు

కొత్తూరు: మెట్టూరు బిట్–1 ఆర్ఆర్ కాలనీలో అభివృద్ధి పనుల కోసం గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 6.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న మూడు రచ్చబండలు, బోర్ల ఏర్పాటు పనులకు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు శనివారం భూమిపూజ చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి పంకజదాస్, మఠం పూర్ణ, బోరాఫీస్, గొంటి రమేష్, బర్రి పెద్దమోహన్ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మరమ్మతులు



సబ్‌స్టేషన్‌లో పనులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

ఎల్.ఎన్.పేట: మండలంలోని రావిచెంద్రి వద్ద ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులను శనివారం చేపట్టారు. గత నెల 21వ తేదీ రాత్రి పిడుగు పడి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రూ.5 కోట్లకు పైగా విలువచేసే పరికరాలు కాలిపోయాయి. రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరాలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ అధికారులు పత్యామ్నాయ ఏర్పాటు చేసి మండలానికి సుమారు నెల రోజులుగా అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేశారు. కొత్త పరికరాలు రావటంతో శనివారం రోజంతా అమర్చే పనులను చేపట్టామని విద్యుత్ శాఖ డీఈ వెంకటేశ్వరావు తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది పిడుగులు పడిన కారణంగా గార మండలంలో రెండు, పైడి భీమవరం, పాతపట్నం, ఎల్.ఎన్.పేట మండలాల్లో ఒక్కో విద్యుత్ సబ్ స్టేషన్లు కాలిపోవడంతో కొత్తవి ఏర్పాటు చేశామన్నారు.

మురుగునీటి సమస్య పరిష్కరించాలి

కొత్తూరు: కొత్తూరులోని కాలేజీ రోడ్డులో నెలకున్న మురుగునీటి సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాదరావు కోరారు. సమస్యను సమస్య పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి రెండో రోజుకు చేరింది. మురుగునీటి సమస్యను పరిష్కరించి స్థానికుల ఇబ్బందులను తీర్చాలన్నారు.

కుటుంబీకుల ఓట్లన్నీ ఒకే కేంద్రంలో ఉంచాలి

నరసన్నపేట: ఒకే కుటుంబంలో ఉన్నవారి ఓట్లను ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేటట్టు చూడాలని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లుకలాపు రవి కోరారు. ఈ మేరకు తహసీల్దార్ ఎ.సింహాచలానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నిల కమిషన్ సూచనల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసన్నపేట పట్టణంలో ఉన్న ఓటర్లను మరోసారి పరిశీలించాలని, ఒకే కుటుంబంలో ఉన్న ఓట్లు ఒకే కేంద్రంలో ఉన్నట్లు చూడాలని నాయకులు కోరారు. గతంలో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. ప్రస్తుత జాబితా ప్రచురణలో పాత పద్ధతిలోనే ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. పారిశల్లి పంచాయతీల్లో ఊర్లో లేనివారి ఓట్లు చాలా వరకూ జాబితాలో ఉన్నాయని వీటిని తొలగించాలని కోరినా బీఎల్‌వో పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు గుప్త, సాయిప్రసాద్ ఉన్నారు.

ఊరూరా వైద్య సేవలు

ఊరూరా అందుతున్న వైద్య సేవలతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్యానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని నాయకులు, అధికారులు అన్నారు. సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం మండలాల్లోని పలు గ్రామాల్లో శనివారం వైద్య శిబిరాలను నిర్వహించారు. రోగులకు డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

చెన్నాపురంలో 410 మందికి ఆరోగ్య తనిఖీలు

నరసన్నపేట: మండలం చెన్నాపురంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య ప్రారంభించారు. దీంట్లో 410 మందికి తనిఖీలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ ఆరంగి మురళితో పాటు పలువురు పాల్గొన్నారు.



జలుమూరు: రావిపాడులో వోపీ వివరాలు తెలుసుకుంటున్న పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య



నరసన్నపేట: చెన్నాపురంలో రోగుల రిజిస్ట్రేషన్ జాబితాను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ధర్మాన కృష్ణచైతన్య



పాతపట్నం: తెంబూరులో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్



కొత్తూరు: వసపలో మందులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఘనంగా గౌరీ పౌర్ణమి పూజలు



హిరమండలంలో నందన్నకు పూజలు చేస్తున్న భక్తులు



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో అమ్మవారికి మొక్కలు చెల్లిస్తున్న భక్తులు

హిరమండలం: గౌరీపౌర్ణమి సందర్భంగా నందన్న సంబరాలు వైభవంగా జరుగుతున్నారు. నందేశ్వర సమేత గౌరీశంకరుల తిరువీధి ఉత్సవం శనివారం మండలంలోని పలు గ్రామాల్లో జరిగాయి. హిరమండలం, కోరాడ, పిండ్రువడ, అంబావల్లి, తుంగతంపర, తంప, ధనుపురం, కొండరాగోలు, భగీరథపురం, చొర్లంగి తదితర గ్రామాల్లో గౌరీ ఉత్సవాలు జరుగుతున్నాయి.

సరుబుజ్జిలిలో..

సరుబుజ్జిలి: గౌరీపౌర్ణమి ఉత్సవాలు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పురుషోత్తపురంలో గ్రామ అసిరి తల్లికి భక్తులు మొక్కులు చెల్లించారు. భక్తులంతా ఊడిక కొమ్ములు, అగ్గికాగడాలు, ముగ్గాటలతో అమ్మవారి సన్నిధానానికి చేరుకుని పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గ్రామాల్లో సత్సంగమాలు జరగాలి



ఆధ్యాత్మిక సత్సంగంలో వక్తలు

సారవకోట: గ్రామాల్లో ఆధ్యాత్మిక సత్సంగమాలు జరగాలని గీతా ప్రవచకులు కంచుమోజు రామ్మోహనరావు అన్నారు. గౌరీ పౌర్ణమిని పురస్కరించుకుని కిన్నెరవాడ గ్రామంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో అర్చకులు సిద్ధయ్య స్వామి ఆధ్వర్యంలో శనివారం ఆధ్యాత్మిక సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక సత్సంగమాలు హిందూ ధర్మాన్ని పరిరక్షించేందుకు ఉపయోగపడతాయన్నారు. అప్పలాచార్యులు, సోమేశ్వరరావు, బోయిన వెంకటరమణలు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. తొలుత ఆలయ ఆవరణలో గోపూజా కార్యక్రమం చేపట్టారు.

'పులికాలం' నాటిక ప్రదర్శన రేపు

ఆమదాలవలస: ఆమదాలవలసకు చెందిన కవి కుప్పిలి వెంకట రాజారావు రచించిన 'పులికాలం' నాటికను ఈ 30వ తేదీన గేదెలవానిపేటలో ప్రదర్శించనున్నారు. ఈ విషయాన్ని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో నిర్వహిస్తున్న నందెన్న ఉత్సవాల సందర్భంగా రాత్రి ఏడు గంటలకు నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు.